सत्यमेव जयते

భారత ప్రభుత్వం

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

# నిష్ఠ

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల సమగ్రాభివృద్ధి కై జాతీయస్థాయి కార్యక్రమం

# విద్యా ప్రణాళిక, అభ్యాసి కేంద్రిత బోధన, అభ్యసన ఫలితాలు, సహితవిద్య

**(Curriculum, Learner Centered Pedagogy Learning out comes and Inclusive Education)**

విద్య మా హక్కు

సమగ్ర శిక్షా

అందరూ చదవాలి-అందరూ ఎదగాలి


సమగ్రశిక్షా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**2020**

# విద్యా ప్రణాళిక, అభ్యాసి కేంద్రిత బోధన, అభ్యసన ఫలితాలు, సహితవిద్య

## (Curriculum, Learner Centered Pedagogy Learning out comes and Inclusive Education)

### పరిచయం

ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం (Right to free and Compulsory Education Act-2009) మరియు జాతీయ విద్యా విధానాల అమలు ఫలితంగా చాలా సంవత్సరాలుగా చైతన్య రహితంగా ఉన్న పాఠశాలలు జ్ఞాన నిర్మాణ కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ శిక్షకులు (Teacher Educators)గా మనం అభ్యాసకుల (Learners) వైవిధ్యాన్ని గ్రహించాలి. పిల్లల అభ్యసన శైలులు వేరువేరుగా ఉంటాయి. కాబట్టి ఒకే పద్ధతిలో బోధించకూడదని మనం గమనించాలి. అభ్యాసకులందరి సామర్థ్యాలకు తగినట్లు సవాళ్ళతో (Challenges) కూడిన బోధనాభ్యసన ప్రక్రియలను (Teaching Learning Process) అమలు చేయడం ద్వారా విద్యార్థులందరూ ఆశించిన ఫలితాలు (Expected outcomes) సాధించే విధంగా కృషి చేయవలసిన అవసరం గతానికంటే ఇప్పుడు అధికంగా ఉంది.

> **పిల్లలు మనం బోధించే విధానాల ద్వారా నేర్చుకోలేకపోతే, వారు అభ్యసించే పద్ధతిలో మనం బోధించాలి.**
> **– ఇగ్నేసియో ఎస్ట్రాడా**

ఈ మాడ్యూల్ మీలాంటి ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల అధ్యాపకుల (Teacher Educators) సామర్థ్య నిర్మాణానికి సంబంధించినది. తరగతి గదులలో విభిన్న నేపథ్యాలున్న విద్యార్థులను గుర్తించడానికి వారి అభ్యసన శైలులు (learning styles) వేగానికి (pace) అనుగుణంగా సహిత / సమ్మిళిత బోధనా విధానాలను (inclusive methodologies) ఎన్నుకోవడానికి ఈ మాడ్యూల్ సహకరిస్తుంది. పరిశోధనలు మరియు అనుభవాలను క్రోడీకరించి ఇచ్చిన సూచనలను ఒకే తరగతిలోని విభిన్న అభ్యసన అవసరాలను తీర్చడానికి మరింత విలీన / సహిత తరగతిగది అభ్యసన వాతవారణాన్ని (inclusive classroom environment) కల్పించడానికి ప్రధానంగా సహాయపడుతుంది. జాతీయ విద్యా విధానాలు, విద్యాప్రణాళికలు, పాఠ్యపుస్తకాలు, జాతీయ విద్యా ప్రణాళికా చట్రం (NCF-2005) మరియు ఇటీవల రూపొందించిన అభ్యసన ఫలితాలు (learning outcomes) విద్యా ప్రణాళిక ఆశించే ఫలితాలను బోధనాభ్యస్యన ప్రక్రియలలో అనుసంధానం చేయడం, (learning outcomes integrating with curricular expectations) గురించి ఈ మాడ్యూల్ సమగ్రంగా మీకు తెలియజేస్తుంది / శిక్షణార్థులకిచ్చే శిక్షణల ద్వారా ఉపాధ్యాయులు అవగాహన చేసుకుంటారు.

> **ముఖ్య సూచన :** శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు చర్చలలో పాల్గొనేటట్లుగా, జట్లుగాను (pairs) సమూహాలుగా (groups) పనిచేయునట్లుగా, మేధోమధనం (brain storming) పరస్పర చర్చలలో పాల్గొనునట్లుగా ప్రతిస్పందనలను (reflection) తెలియ జేయునట్లుగా పరస్పర

చర్చలలో నిమగ్నమయ్యేట్లుగా ఉపాధ్యాయ శిక్షకులు (teacher educators) మరియు ముఖ్య విషయ నిపుణులు (key resource persons) కృషి చేయాలి.

భారతదేశం అనేక స్థానిక, ప్రాంతీయ సంస్కృతుల సమ్మిళిత సమాజం. ఈ దేశప్రజల మత విశ్వాసాలు (religious beliefs) జీవనశైలులు (life styles) సామాజిక సంబంధాల పట్ల వారికున్న అవగాహన విభిన్నంగా ఉంటుంది. విభిన్న నేపథ్యాలు, నమ్మకాలు, విశ్వాసాలు గల సమూహాలు కలిసి జీవిస్తూ అభివృద్ధి చెందడానికి సమానహక్కులు (equal rights) కలిగి ఉన్నారు. విభిన్న సంస్కృతుల సమాహారంగా ఉన్న మన విద్యావ్యవస్థ ఈ విషయమై స్పందించవలసిన అవసరముంది.

– జాతీయ విద్యా ప్రణాళికా చట్రం–2005.

**అభ్యసన లక్ష్యాలు**
**(Learning Objectives)**

**ఈ మాడ్యుల్ ఉపాధ్యాయులకు ఈ కింది అంశాలు తెలియజేస్తుంది.**

- జాతీయ విద్యావిధానాలు, జాతీయ విద్యాప్రణాళిక చట్రాల అభివృద్ధి, రూపకల్పన విద్యాప్రణాళిక మధ్య సంబంధం వాటి విధులు, బోధన, మూల్యాంకనాల గురించి అవగాహన కల్పిస్తుంది.
- జాతీయ విద్యా ప్రణాళిక చట్రం–2005 దృక్పథాలు వివరిస్తుంది. మరియు అది పాఠ్య ప్రణాళిక, పాఠ్యపుస్తకాలుగా ఎలా రూపుదాల్చిందో తెలియజేస్తుంది.
- వైవిధ్యత గురించి సమగ్ర అవగాహనను పెంపొందిస్తుంది. సమ్మిళిత విద్యను / సహిత విద్యను ప్రోత్సహించే, సరైన ప్రచారం చేసే వైఖరులు పెంపొదిస్తుంది.
- సరైన బోధనా పద్ధతులను ఉపయోగించడం ద్వారా విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగు పరచడానికి ప్రస్తుతం ఉన్న నైపుణ్యాలను బలోపేతం చేస్తుంది.
- లింగ సున్నితత్వ తరగతి గది వాతావరణం (gender sensitive class room atmoshpere) పెంపొందే అభ్యసన కృత్యాలు రూపొందించి వినియోగించడానికి సహకరిస్తుంది.
- సమ్మిళిత / సహిత తరగతిగది వాతావరణాన్ని (inclusive class room) కల్పించడానికి విభిన్నమైన అభ్యసన కృత్యాలు, కార్యక్రమాల రూపకల్పనకు తోడ్పడుతుంది.

## ఇతివృత్తం గురించి

వివిధ విద్యా సాంకేతిక పదజాలం, విద్యా విధానాలు, మరియు విద్యా ప్రణాళికల చట్రాలను గురించి విడమరిచి చెప్పుట / విశదీకరించుట. పైన పేర్కొన్న లక్ష్యాలను సాధించడానికి జాతీయ విద్యా విధానం మరియు జాతీయ విద్యాప్రణాళిక చట్రాల గురించి నిశితంగా పరిశీలిద్దాం. విద్యా ప్రణాళిక, పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాలు మరియు అభ్యసన ఫలితాల గురించి అవగాహనను పెంపొందించుకుందాం.

జాతీయ విద్యా విధానం
(National Education Policy)
↓
జాతీయ విద్యా ప్రణాళిక చట్రం
(National Curriculam Frame Work)
↓
విద్యా ప్రణాళిక
(Curricullum)
↓
పాఠ్య ప్రణాళిక
(Syllabus)
↓
పాఠ్య పుస్తకాలు
(Text Books)
↓
ఉపాధ్యాయునికి సహాయక సామాగ్రి
(Teacher Support Material)
↓
అభ్యసన ఫలితాలు
(Learning Outcomes)

## జాతీయ విద్యావిధానం

విస్తృతమైన విద్యా రంగానికి చెందిన వివిధ అంశాలను వివరిస్తూ విద్యావేత్తలు భారతదేశంలో జాతీయ విద్యా విధానం 2019 ముసాయిదాను రూపొందించారు. సంక్షిప్త విద్యా విధానాన్ని భాగస్వాముల పరిశీలనార్థం వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ జాతీయ విద్యా విధానానికి ముందు 1968, 1986వ సంవత్సరాలలో రెండు జాతీయ విద్యా విధానాలను రూపొందించారు. 1986 జాతీయ విద్యా విధానం జాతి, మత, కుల, వర్ణ, ప్రాంత, లింగ భేదాలతో సంబంధం లేకుండా విద్యార్థులు అందరూ నాణ్యమైన విద్యను పొందాలని పేర్కొన్నది. విద్యా సంబంధిత సంస్థలు, భాగస్వాముల సహకారంతో జాతీయ విద్యా ప్రణాళిక చట్రాన్ని జాతీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (NCERT) తప్పని సరిగా అభివృద్ధి చేయాలని తెలిపింది. విద్యా విధానం యొక్క విధాన పత్రాలు చదవడానికి http://www.ncert.nic.in/ www.policy.html.link ను సందర్శించాలి.

ఏ దేశ విద్యావ్యవస్థ అయినా జాతీయ విద్యా ప్రణాళిక చట్రం మీద ఆధారపడి ఉంటుంది. ఇందులో మార్పు చేర్పులకు అనుగుణమైన వివిధ అంశాలతో పాటు మౌలిక అంశాలు ఉంటాయి. భారతదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, రాజ్యాంగ పరమైన బాధ్యతలు మరియు జాతీయ గుర్తింపును పెంపొందించడానికి అవసరమైన ఇతర విషయాలు ప్రధానమైన అంశాలుగా ఉంటాయి. ఇవి అన్ని సబ్జెక్టులలోని పాఠ్యాంశ విషయాల్లో అంతర్లీనంగా ఉంటాయి. భారతదేశపు సాంస్కృతిక వారసత్వం, సమానత్వం, ప్రజాస్వామ్యం మరియు లౌకికవాదం స్త్రీ పురుష సమానత్వం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక అడ్డంకులను తొలగించడం, చిన్న కుటుంబ ప్రమాణాలను పాటించటం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, ఉపదేశించడం వంటి విలువలను ప్రోత్సహించడం మొదలగునవి. అన్ని విద్యా కార్యక్రమాలు రాజ్యాంగ లౌకిక విలువలకు జాతీయ విద్యా విధానం,1986 కి అనుగుణంగా బోధిస్తారు.

**చర్చనీయాంశాలు**

కాలంతో పాటు విధానాలు మారతాయి. ఈ మార్పు NEP 1986 నుండి NEP 2020 వరకు రూపకల్పన దశలో స్పష్టంగా కనిపిస్తుంది. ఉదాహరణకు NEP 1986 లో చెప్పిన పాఠశాల విద్యా నిర్మాణం 10+2+3 కాగా NEP 2020 లో సూచించిన పాఠశాల విద్యా నిర్మాణాలపై 5+3+3+4. దీని గురించి మీ అవగాహన ఏమిటో మీ సహ ఉపాధ్యాయులతో చర్చించండి. అలాగే ఈ రెండు విధానాల మధ్యగల తేడాలను తోటి శిక్షణార్థులతో పంచుకోండి.

## జాతీయ విద్యా ప్రణాళికా చట్రాల చారిత్రక దృక్పథం

NCF - 2005 అనేది ఒక మైలురాయి వంటి పత్రం తరగతి గదిలో అమలు సందర్భంగా ఎదురయ్యే సమస్యలు/చిక్కుల గురించి మరింత కూలంకషంగా/లోతుగా తెలుసుకునే ముందు వివిధ విద్యా విధానాలు వాటి చట్రాలను గురించిన చారిత్రక అవలోకనం అవసరం.

విద్యాప్రణాళిక సామగ్రిని సమగ్రంగా అభివృద్ధి చేయడంకోసం 1961లో NCERTని స్థాపించారు.

మొదటి జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రాన్ని 1975లో అభివృద్ధి చేశారు. NPE 1986కు కొనసాగింపుగా 1988 వ సంవత్సరంలో "ప్రాథమిక మరియు సెకండరీ విద్య కొరకు జాతీయ విద్యా ప్రణాళిక చట్రం" అనే మరొక విద్యా ప్రణాళికా చట్రాన్ని NCERT రూపకల్పన చేసింది.

**NCF - 2005 మార్గదర్శక సూత్రాలు**

- తరగతి గది బయట జీవితాన్ని జ్ఞానాన్ని తరగతి బోధనతో అనుసంధానించాలి.





- అభ్యసనాన్ని బట్టీ పట్టే / కంఠస్థం చేసే పద్ధతుల నుండి దూరం చేయాలి.



- బోధనాభ్యసన పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థి సంపూర్ణ వికాసానికి తోడ్పడేలా విద్యా ప్రణాళికను బలోపేతం చేసుకోవాలి. పాఠ్యపుస్తకాల పరిధి దాటి విద్యార్థికి అభ్యసనానుభవాలు కల్పించాలి.

- పరీక్షల్ని మరింత సరళీకరించి తరగతి గది అనుభవాలతో అనుసంధానం చేయాలి.





- మన దేశ ప్రజాస్వామ్య విధానాలకు లోబడి శ్రద్ధా సక్తులతో కూడిన సంరక్షణ చర్యలు చేపట్టాలి.

జాతీయ విద్యా విధానం–1986 లో పేర్కొన్న జాతీయ మౌలికాంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. 2000 సంవత్సరంలో పాఠశాల విద్య–2000 కొరకు జాతీయ విద్యా ప్రణాళిక చట్రం–2000 రూపొందించారు. నేర్చుకున్న విద్య అభ్యాసకుల సామాజిక, సాంస్కృతిక, భావోద్వేగ మరియు ఆర్థిక అవసరాల గురించి ప్రతిస్పందించడానికి సహాయపడేలా ఉండాలని ఈ విద్యాప్రణాళిక ప్రధానంగా ప్రస్తావించింది.

## NCF - 2005 సంక్షిప్త సారాంశం

2005లో NCERT జాతీయ విద్యా ప్రణాళిక చట్రం 2005 తయారుచేసి /రూపకల్పన చేసి పాఠశాల విద్యకు 21 ఆధార పత్రాలను (21 position papers) వివిధ అంశాలకు తయారు చేసారు. జాతీయ విద్యా ప్రణాళిక చట్రం –2005 అమలు గురించి ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం–2009 కూడా స్పష్టంగా ప్రస్తావించింది. అభ్యాసి కేంద్రీకృత వాతావరణంలో అభ్యాసకులకు ఎటువంటి ఒత్తిడి లేని అభ్యసనాన్ని కల్పించడం గురించి ఇది దృష్టి సారించింది. మరిన్ని వివరాలకొరకు http/mhrd.govt.in/rte/ అనే వెబ్‌లింక్‌ను సందర్శించండి.

సామాజిక మరియు ఆర్థిక మార్పులదృష్ట్యా జాతీయ విద్యా ప్రణాళిక చట్రం –2005 (NCF - 2005) పాఠశాల విద్యకు ఈ కింది లక్ష్యాలను గుర్తించింది.

- పిల్లలు స్వతంత్రంగా ఆలోచించి, వ్యవహరించే వారుగా వ్యవహరిస్తూ ఇతరుల సంక్షేమం/ శ్రేయస్సు పట్ల, అనుభూతుల పట్ల సున్నితంగా స్పందించడం.
- నూతన పరిస్థితులకు అనుగుణంగా సృజనాత్మకంగా నమ్రతతో ప్రతిస్పందించ గలగాలి. ప్రజాస్వామిక ప్రక్రియల్లో భాగస్వాములయ్యేలా అభ్యాసకులను/ విద్యార్థులను ఆచరణశీలురుగా తయారు చెయ్యాలి.
- ఆర్థిక కార్యకలాపాలలో భాగస్వాములయ్యేలా సామాజిక పరివర్తన దిశగా కృషి చేసే సామర్థ్యాన్ని పిల్లల్లో పెంపొందించగలగాలి.
- ఈ లక్ష్యాలను సాధించే క్రమంలో భాగంగా సమానత్వం, నాణ్యత మరియు సరళీకృత పద్ధతులు స్వీకరించే లక్షణాలపై పాఠశాలలు దృష్టి పెట్టాలి. మనదేశంలోని వైవిధ్యత దృష్ట్యా విద్యార్థుల నేపథ్యాలను, సందర్భాలను తరగతి గదుల్లోకి తీసుకురావడం తప్పనిసరి అవసరం.
- ఉపాధ్యాయుల బోధన పాఠ్య పుస్తకాల పరిధి దాటి ఉండాలని NCF - 2005 నొక్కి చెప్పింది. పాత్ర పోషణ (role play) చిత్ర లేఖనం, రంగులు వేయడం (paintings), నాటకాలు/నాటికలు, క్షేత్ర పర్యటనలు (field trips) మరియు ప్రయోగాలు చేయుట ద్వారా విద్యార్థులు తమ స్వంత అనుభవాల నుంచి నేర్చుకునే విధంగా విద్యార్థులకు అవకాశాలు కల్పించాలి.
- మూల్యాంకనం కూడా అభ్యసనమే అని భావింపజేసే అవసరం గురించి NCF - 2005 ప్రధానంగా పేర్కొన్నది. మూల్యాంకనం తరగతి బోధనాభ్యసన ప్రక్రియల్లో అంతర్నిర్మితంగా (integrate)

ఉండేలా చూడవలసిన అవసరాన్ని గురించి NCF - 2005 పేర్కొన్నది. పరీక్షా ఫలితాల కోసం ఎదురు చూడటం, నమోదు చేయడం, నివేదికలు తయారు చేయడానికి సమయం వెచ్చించే దానికంటే అభ్యాసకులకు అభ్యసన సహాయాన్ని అందించే ఉద్దేశ్యంతో ఉపాధ్యాయులు పిల్లలను తమదైన రీతిలో నిరంతరంగా మరియు సమగ్రంగా మూల్యాంకనం చేయాల్సిన ఆవశ్యకత కలదు. గణితం, భాషలు, విజ్ఞానశాస్త్రాలు మరియు సాంఘిక శాస్త్రాల అభ్యసనంతో పాటు జీవన నైపుణ్యాలు వ్యక్తుల సామాజిక, భావోద్వేగ మరియు మానసిక చలనాత్మక నైపుణ్యాలకు కూడా ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించింది. విద్యార్థి కేంద్రీకృత అభ్యసనాన్ని NCF - 2005 ప్రముఖంగా ప్రస్తావించి పాఠ్యప్రణాళిక (syllabus)ను అభివృద్ధి చేయాలని తెలిపింది. పాఠ్య పుస్తకాల రూపకల్పన, తరగతి గది కృత్యాల గురించి ప్రణాళిక రూపకల్పన చేసేటప్పుడు విద్యార్థి కేంద్రీకృతంగా (student centric) రూపొందించుకోవాలని సూచించింది.

- ఉదాహరణకు ప్రాథమిక స్థాయిలో "మొక్కలు" గురించి ఒక వివరణ చేర్చాలనుకుంటే పిల్లలు వారి రోజు వారి జీవితంలో వారు తాకే మరియు వాటిని గురించి మాట్లాడగలిగే పాఠ్య ప్రణాళిక (syllabus) మీద దృష్టి పెట్టాలి. పాఠ్యపుస్తకం దానికి సంబంధించిన కృత్యాలను కలిగి ఉండాలి. పిల్లలు తమ ఇళ్ళ వద్ద, పరిసర ప్రాంతాలలో పాఠశాలలో మరియు ఇతర ప్రాంతాల వద్ద చూసిన మొక్కల గురించి అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకునే చిత్రాలను, పోస్టర్లను తయారుచేసే అవకాశాలను కల్పించడం గురించి ఉపాధ్యాయుల బోధన ప్రణాళికలో/ ప్రక్రియలో చేర్చాలి. ఈ ప్రక్రియలో విద్యార్థులు తమ అనుభవాలను పాఠ్యపుస్తకంలో ఇచ్చిన అంశాలతో పోల్చుకుంటారు / అనుసంధానిస్తారు. ఇలా చేస్తున్నప్పుడు ప్రతి విద్యార్థి సాధించిన అభ్యసన పలితాలు పురోగతిని, ప్రగతిని ఉపాధ్యాయులు పరిశీలిస్తారు / గమనిస్తారు.

**చర్చనీయాంశాలు :** పాఠశాలలో ఉపాధ్యాయుని రోజు వారి కార్యకలాపాల గురించి ఇద్దరిద్దరు కలిసి చర్చించండి. పైన పేర్కొన్న విద్యా లక్ష్యాలు ఏవైనా రోజువారీ భోధనలో చోటు చేసుకున్నాయా విశ్లేషించండి. మీరు రోజువారీ బోధనాభ్యసన ప్రక్రియను ఏ విధంగా నిర్వహిస్తారు?

- పాఠశాలలో నేర్చుకునే సబ్జెక్టులకు మరియు NCF - 2005 వివిధ సబ్జెక్టుల బోధనను నిశితంగా పరిశీలిద్దాం. బహు భాషాబోధన సమయంలో బహు భాషా సామర్థ్యాన్ని పెంపొందించడానికి భాషను ఒక వనరుగా ఉపయోగించాల్సిన అవసరం వుందని ఇది ప్రముఖంగా పేర్కొంది. వివిధ సబ్జెక్టులను బోధించేటప్పుడు భాషాభ్యసనానికి కూడా ప్రాముఖ్యత ఇవ్వాలి. చదవడం, రాయడం, వినడం, మాట్లాడడం అనేవి విద్యార్థుల భాషానైపుణ్యాలు పెంపొందిస్తాయి. ఇది విద్యా ప్రణాళిక రూపకల్పనకు ఆధారం కావాలి. ఆలోచన, తార్కిక వివేచన, దృశ్యీకరణం, అమూర్త భావనలను అర్థం చేసుకోవడం, సమస్యలను పరిష్కరించడం వంటి వాటిని పెంపొందించే విధంగా గణితాన్ని బోధించాల్సిన అవసరం ఉంది. పిల్లలు తమ రోజువారీ అనుభవాలను

పరిశీలించడానికి మరియు విశ్లేషించడానికి అనుగుణంగా సైన్సు బోధన మెరుగుపడాలి. పర్యావరణానికి సంబంధించిన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రతి సబ్జెక్టులో బాహ్య పరిసరాలకి వెళ్ళి, ప్రాజెక్ట్ పనులతో కూడిన విస్తృత కార్యకలపాలను నిర్వహించాలి.

సాంఘికశాస్త్ర అభ్యసనం అట్టడుగు వర్గాల దృక్పథంపై ప్రాధాన్యత ఇవ్వాలి. సాంఘికశాస్త్ర సంబంధిత అంశాలను రుపొందించేవారు దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. అట్టడుగు వర్గాలు, మైనారిటీలకు చెందిన పిల్లల పట్ల లింగ, న్యాయ పరమైన వివక్షత లేకుండా సున్నితత్వం పాటించడం గురించి సామజిక శాస్త్రానికి సంబంధించిన అన్ని విధానాల ద్వారా తెలియజేయాలి. NCF - 2005 విద్యా ప్రణాళికకు సంబంధించి నాలుగు ఇతర రంగాల పై కూడ దృష్టి సారించింది అవి పని విద్య, కళా విద్య, మరియు వారసత్వపు హస్తకళలు (heritage crafts) ఆరోగ్య–వ్యాయామ విద్య మరియు శాంతి విద్య–వీటిని పాఠ్యాంశాల పరిధిలోకి తీసుకురావాలని సూచించింది. ప్రాథమిక దశ నుండే పనితో అభ్యసనాన్ని ముడిపెట్టాలని/అనుసంధానించాలని సూచించింది. దీని వల్ల జ్ఞానం అనుభవంగా మారి స్వావలంబన చేకూరుతుంది. దీని వల్ల సృజనాత్మకత, పరస్పర సహకారం వంటి ముఖ్యమైన వ్యక్తిగత మరియు సామాజిక విలువలు కూడా పెంపొందించబడతాయి.

అన్ని స్థాయిలలో కళను ఒక సబ్జెక్టుగా సిఫార్సు చేశారు. అంటే నాలుగు ప్రధాన రంగాలైన సంగీతం, నృత్యం, దృశ్య ప్రదర్శన రూపాలు, రంగస్థల కళలు (theatre arts) కు ప్రాధాన్యతను ఇచ్చింది. వీటిని చర్చించడం, పాల్గొనడం వంటి భాగస్వామ్య పద్ధతుల ద్వారా నేర్చుకునేలా చేయాలి.

NCF 2005కు అనుగుణంగా సమ్మిళిత వాతావరణంలో విద్యార్థి కేంద్రీకృత భోధనాశాస్త్ర దృక్పథాలు ప్రతిబింబించేలా పాఠ్య ప్రణాళికలు, పాఠ్య పుస్తకాలను రూపొందించారు. పాఠ్యాంశ విషయాలకోసం అభివృద్ధి చేసిన పాఠ్య ప్రణాళిక (syllabus), పాఠ్యపుస్తకాల ద్వారా ప్రతి విద్యార్థి నేర్చుకునే సామర్థ్యం ఉందని మనం గుర్తుంచుకోవాలి. అయితే అభ్యసన వాతావరణం, పరిస్థితులు అవసరానికి తగిన సామగ్రి మొదలైనవి సమకూర్చినప్పుడు నేర్చుకోవడం ఆసక్తికరంగా ఉంటుంది. అందువల్ల ఏ పాఠ్య పుస్తకాన్ని భోధించినా, దానికి సంభందించిన లక్ష్యాలు ప్రతిబింబించేలా దివ్యాంగులు, అణగారిన వర్గాల పిల్లలతో పాటు మిగతా పిల్లలు అందరు వీటిని ఎలా వినియోగిస్తారో దృష్టిలో పెట్టుకోవాలి.

**చర్చనీయాంశాలు**

- విద్యార్థి కేంద్రీకృత విధానాలను పెద్ద తరగతి గదులు, ఎక్కువ మంది పిల్లలు గల తరగతి గదులలో ఉపయోగించవచ్చా?
- విద్యార్థి కేంద్రీకృత బోధనకు అనుగుణంగా అన్ని సబ్జెక్టులకు ప్రణాళిక రూపకల్పన చేయగలమా?

**విద్యా ప్రణాళిక :** మనందరం పాఠశాల ప్రక్రియ ద్వారానే అభ్యసించాము. పాఠశాలలో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదపడే అన్ని కార్యకలాపాలను, విద్యా ప్రణాళిక ఆధారంగా నిర్వహిస్తారని మనకు తెలుసు. విద్యా ప్రణాళిక మరియు దీని భోదన గురించిన అవగాహన పాఠశాల విద్యతో సంబంధం ఉన్న

వారందరికి అవసరం. దీని వల్ల పాఠ్యపుస్తకంలోని విషయం (content) ద్వారా జ్ఞానాత్మక మరియు మానసిక విలువల అభివృద్ధికి సంబందించిన విషయాలను అర్థం చేసుకుంటూ, లింగభేదం లేకుండా బోధన అభ్యసన ప్రక్రియలో అభ్యాసకులందరినీ భాగస్వాములమయ్యేలా చేయగలుగుతారు.

*విద్యాప్రణాళిక ఒక ప్రణాళికాబద్ధమైన కార్యకలాపాల సమాహారంగా అర్థం చేసుకోవచ్చు. అది ఒక నిర్దిష్టమైన లక్ష్యం, కొన్ని లక్ష్యాలను సాధించడానికి రూపొందించారు. ఇందులో బోధనాంశాలకు సంబంధించిన విషయాన్ని అభ్యాసకులతో అభివృద్ధి చేసిన జ్ఞానం, నైపుణ్యాలు మరియు వైఖరులతో కూడా ఉంది. ఇది పాఠ్య ప్రణాళిక, పాఠ్య పుస్తకాలు ఇతర అభ్యసన సామగ్రి బోధన పద్ధతి మరియు మదింపులతో పాఠ్య విషయ ఎంపిక విధానాలు, పాటించిన ప్రమాణాలు, పద్ధతులు సామాగ్రి మరియు మూల్యాంకనం కలిగి ఉంటుంది. మరింత సమాచారం కొరకు NCERT వారు ప్రచురించిన* ***'విద్యాప్రణాళిక, పాఠ్యప్రణాళిక' (syllabus) మరియు పాఠ్యపుస్తకాలు ఆధారపత్రం*** *చదవండి.*

**విద్యా ప్రణాళిక నిర్ణయించే ప్రాథమిక అంశాలు:** అభ్యసించిన సిద్ధాంతాలు మరియు సామాజిక ప్రభావాల ద్వారా అందిన మానవ అభివృద్ధి పరిజ్ఞానం, దీనికి అదనంగా సమాజం అవసరాలు, ఆకాంక్షలు వివిధ సబ్జెక్టుల పాఠ్యాంశాలు మరియు వాటి కూర్పు వంటివి విద్యా ప్రణాళిక స్వభావాన్ని నిర్ణయిస్తాయి. దీనితో పాటు విద్యా ప్రణాళిక పరివర్తన కారకమైన పాత్రను పోషిస్తుంది. పాఠశాల విద్యావ్యవస్థలో కొన్ని అంశాలు విద్యా ప్రణాళికద్వారా అనధి కారికంగా బోధింపబడడం. అంతర్గతంగా బోధింపబడతాయని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ బోధకులకు తెలిసిన విషయమే.

పాఠశాల ప్రక్రియలలో విద్యా ప్రణాళిక ద్వారా విద్యార్థుల ప్రవర్తన, విద్యార్థులు సంపాదించే వైఖరులు ఇమిడి ఉంటాయి. అయితే వీటిని తెలియకుండానే చేస్తారు. విద్యార్థులు పాఠశాలలో గ్రహిస్తారు. అది సాంప్రదాయక అధ్యయన కోర్సులో భాగం కావచ్చు లేదా కాకపోవచ్చు.

## పాఠ్యప్రణాళిక (Syllabus)

పాఠ్యప్రణాళిక తరగతి వారీగా ఇతివృత్తాలను, అంశాలను అందజేస్తుంది. వాటిని పూర్తి చేయాల్సిన కాలవ్యవధితో పాటు మదింపు/ ముల్యాంకన ప్రమాణాలను తెలియజేస్తుంది.

పాఠ్యప్రణాళిక అనేది కోర్స్‌కు చెందిన సమాచారాన్ని తెలియజేయడంతో పాటు అంచనాలను, బాధ్యతలను గురించి తెలియజేసే పత్రం. ఇది కోర్స్ పరిధి ప్రాథమిక అంశాలతో కూడిన ఏ అంశాన్ని ఎప్పుడు పూర్తి చేయాలి? ఇందు కనుగుణంగా వార్షిక ప్రణాళిక, పరీక్షలు, మదింపు/ముల్యాంకనాలను తగిన మార్గదర్శకాలతో తెలియచేస్తుంది. ఇది అభ్యసన ఫలితాలు, మదింపు భోధనా విధానాలు ప్రక్రియల మధ్య సంబంధాలను వివరిస్తుంది. విద్యార్థులకు దిశానిర్దేశం చేయడానికి అనుగుణంగా కోర్స్ నిర్మాణాత్మక అమరికను వారి అభ్యసనం ద్వారా ప్రస్తుతం చేస్తుంది. విద్యా సంబంధమైన పాఠ్యప్రణాళికకు నాలుగు ముఖ్యమైన భాగాలున్నాయి. అవి ఇతివృత్తం, ప్రశ్నలు, లక్ష్యాలు, కృత్యాలు/ కార్యకలాపాలు/వనరులు, ఉపాధ్యాయులకు సూచనలు.

## పాఠ్యపుస్తకాలు (Text books)

పాఠ్యప్రణాళికలో పొందు పరచిన విషయాలు/ ఇతివృత్తాల గురించి సమాచారాన్ని పాఠ్య పుస్తకాలు అందిస్తాయి. పాఠ్య పుస్తకాలు విద్యార్థులందరికి ముద్రిత/డిజిటల్ అభ్యసన వనరులు. ఇవి విద్యార్థులకు/ అభ్యాసకులకు స్నేహపూర్వకంగా ఉండాలి. జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం (NCF) దృక్పథాన్ని (perspective) ప్రతిబింబించేలా ఉండాలి. విద్యార్థి కేంద్రీకృత/ శిశు కేంద్రీకృత పాఠ్య పుస్తకాలు/ అభ్యాసి కేంద్రీకృత లక్షణాలు (child centred / student centred / learner centred text books).

- తక్కువ సమాచారంతో ఎక్కువ కృత్యాలతో పరస్పర చర్యలకు అనుగుణంగా ఉండాలి.
- విద్యార్థులతో సొంతంగా జ్ఞాన నిర్మాణం (knowledge construction) చేసుకోవడానికి వీలుగా ఉండాలి. ప్రతి స్పందించడానికి తగినన్ని అవకాశాలు కలిగి ఉండాలి.

### మనం తినే/ భుజించే ఆహారం

నేను నిన్న రాత్రి సజ్జలు మరియు బెల్లంతో తయారు చేసిన చపాతీ తిన్నాను.

నేను అన్నం మరియు పప్పు వండాను.

మా ఇంట్లో నిన్న ఎటువంటి ఆహారం వండలేదు.

నేను మా నానమ్మ / జేజమ్మ / అవ్వతో కలిసి గురుద్వారాలో ఉన్న వంటశాలకు వెళ్ళాను. మేము పప్పు మరియు చపాతి తిన్నాం.

మా అమ్మ నాకు ఇష్టం లేని పాయసం మరియు పూరీ తయారు చేసింది. అందుకే నేను వాటికి బదులుగా ఆమ్లెట్ / కోడి గుడ్డు అట్టు తిన్నాను

మా అమ్మ చేపలు వండింది. అవి చాలా ఎక్కువ తిన్నాను. అవి చాలా రుచిగా ఉన్నాయి.

మా అమ్మ తాను పనిచేసే చోట నుండి మాకు నూడిల్స్ తెచ్చింది. వాటిని మేము ఇష్టంగా తిన్నాం.

- మన దేశ వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, పరిగణనలోనికి తీసుకొని రూపకల్పన చేయాలి.
- విద్యాప్రణాళిక (curriculum) విద్యార్థి కేంద్రీకృత అభ్యసనం (student centred learning)
- రాజ్యాంగం నిర్దేశించిన విలువలు పట్ల ప్రజాస్వామిక నిబద్ధతను (democratic commitment) ప్రదర్శించడం.
- సామాజిక అంశాలైన లింగ భేదం వైవిధ్యం (gender differentiation) సమైక్యత (unity) మొదలైన అంశాల పట్ల సున్నిత దృక్పథాన్ని పెంపొందించడం.

- పని చేయడానికి వీలుగా సున్నిత దృక్పథాన్ని (a gentle look) అందించే ప్రయత్నం చేయడం.
- అంతర్గత మూల్యాంకనానికి (internal assessment) కు అవకాశాలు కల్పించడం/ అనుసంధానించడం/ సమీకృతం (integrate) చేయడం.
- పాఠ్యాంశాలను సరళమైన భాషలో అందించడం.
- కళలు (Arts), ఆరోగ్యం (health) మరియు వ్యాయామ విద్యను (physical education) అందించడం.

**పాఠశాలల్లో గ్రంథాలయాల పాత్ర :** (Role of libraries in schools) పాఠశాల గ్రంథాలయాన్ని ఒక మేథోపరమైన ప్రదేశంగా భావించాలని NCF - 2005 సూచించింది. ఇక్కడ ఉపాధ్యాయులు, పిల్లలు, సమాజ సభ్యులు జ్ఞానాన్ని కల్పనా శక్తిని పెంచుకునే ప్రదేశం గ్రంథాలయం.

పాఠశాల గ్రంథాలయం పాఠశాలలో నేర్చుకునే అన్ని పాఠ్యాంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఏకీకృతం చేసుకునే కేంద్రంగా ఉండాలి. అక్షరాస్యత పై (literacy) చాల సంవత్సరాలుగా జరిగిన అధ్యయనాల నుండి విద్యా వేత్తలు తెలియజేసిన అభిప్రాయం ప్రకారం పుస్తకాలతో అధిక పరిచయం కలిగిన పిల్లలు మంచి పాఠకులుగా మారుతారు / స్వతంత్ర పాఠకులుగా మారుతారు.

విద్యార్థులు ప్రతిరోజు పుస్తకాలు చదివేలా, గ్రంథాలయాలను వాటిలోని పుస్తకాలను విస్తృతంగా ఉపయోగించి, విస్తార పఠనం (extensive reading) ద్వారా పఠనం మెరుగు పరుచుకుంటూ స్వతంత్ర పాఠకులు (independent readers) గా మారే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకు మించిన జ్ఞానవనరులను అన్వేషించే అవకాశాన్ని ఉపాధ్యాయులు గ్రంథాలయాల ద్వారా అందించవచ్చు. నేటి బాలలు గ్రంథాలయాల్లో సాహిత్యం కేవలం కథలకు మాత్రమే పరిమితం కాకుండా కాల్పనిక, వాస్తవిక కవిత్వం వంటి విస్తృతమైన పుస్తకాలు ఉన్నాయి. ప్రాథమిక తరగతులు పిల్లలు మొదలుకొని ఉన్నత తరగతుల పిల్లల వరకు నేర్చుకోవడానికి, అభ్యసించడానికి, చదవడానికి గ్రంథాలయాలు బాగా ఉపయోగపడుతున్నాయి. అంతేకాకుండా ఉపాధ్యాయులకు కూడా గ్రంథాలయాలు గొప్ప అధ్యయన, పరామర్శ గ్రంథాలను అందిస్తూ గొప్పవనరులుగా ఉపయోగపడుతున్నాయి. పాఠశాల గ్రంథాలయాలు ప్రత్యేకగదిలో గానీ, తరగతి గ్రంథాలయంగా గానీ ఏ రూపంలో ఉంటే అది బాగా పనిచేస్తుందని పాఠశాల భావిస్తుందో ఆవిధంగా వాటిని నిర్వహించాలి. పిల్లలు పుస్తకాలతో పరస్పరచర్య జరపడం ఇక్కడ ప్రధానం. రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు వారి స్థానిక పరిస్థితుల ఆధారంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, లైబ్రేరియన్లు పాఠశాలల్లో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడానికి మరియు దానిని నిర్వహించడానికి కొన్ని అవసరమైన మార్గదర్శకాలను అందించడానికి గ్రంథాలయ శిక్షణ మాడ్యూల్స్‌ను SCERT, DIETల ద్వారా అభివృద్ధి చేయవచ్చని సూచించారు.

**చర్చనీయాంశాలు**

- మీ తరగతి గదిలో మీరు పాఠ్యపుస్తకాల పరిధిని దాటి (beyond text books) నిర్వహించిన ఒక బోధనాభ్యసన అనుభవాన్ని (teaching learning experience) పంచుకోండి. ఆ అనుభవంలో విద్యార్థుల భాగస్వామ్యం (participation) అభ్యసనం (learning) గురించి మీ అభిప్రాయాలను వివరించండి.
- పాఠశాల విద్యలో గ్రంథాలయాలు ఒక ముఖ్యమైన భాగంకాని, ఎక్కువగా వీటిని పుస్తకాలతో నిండిన ప్రదేశాలుగా పరిగణిస్తారు. గ్రంథాలయాన్ని మరింత చురుకైన (active) మరియు శక్తివంతమైన ప్రదేశంగా ఎలా మార్చాలనే దానిపై మీ అభిప్రాయాలు తెలపండి.

**అభ్యసన ఫలితాలు (Learning Outcomes):–** ఇటీవలే NCERT 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు అభ్యసన ఫలితాలను అభివృద్ధి చేసింది. ఇవి పాఠ్యాంశాలను బట్టీ పట్టే విధానంలో నేర్చుకోవటాన్ని ప్రోత్సహించవు.

జ్ఞానం (knowledge), నైపుణ్యాలు (skills) మరియు సామాజిక, వ్యక్తిగత లక్షణాలు, వైఖరులలో మార్పులు (attitudinal changes) పరంగా ఒక తరగతిలోని పిల్లలు సంవత్సరాంతానికి ఏమి అభ్యసిస్తారో/నేర్చుకుంటారో/సాధిస్తారో అర్థం చేసుకోవటానికి ఉపాధ్యాయులకు మరియు మొత్తం వ్యవస్థకు ఇవి సహాయపడతాయి. సామర్థ్య ఆధారిత (competency based) మూల్యాంకనం (evaluation) చేయడానికి ఉపయోగపడతాయి. అభ్యసన ఫలితాలు అనేవి ఒక నిర్దిష్ట తరగతి లేదా కోర్సు ముగిసే లోపు పిల్లలు పొందవలసిన జ్ఞానం మరియు నైపుణ్యాలను గురించి తెలియచేసేవి. ఇవి పిల్లల అభ్యసనాన్ని మెరుగు పరచడానికి ఇందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు అమలు చేయవలసిన భోధనాభ్యసన విధానాల (pedagogical process) గురించి తెలుసుకోవటానికి సహాయపడతాయి. ఇవి ప్రక్రియ ఆధారితమైనవి (process based). విద్యార్థుల సమగ్రాభివృద్ధి/సంపూర్ణ అభివృద్ధి (holistic development) దిశగా విద్యార్థుల/పిల్లల ప్రగతిని అంచనా వేయటానికి పరిమాణాత్మక (quantitative), గుణాత్మక (qualitative) సూచికలను (indicators) అందిస్తాయి. పరిసరాల విజ్ఞానానికి (environmental science) సంబంధించిన ఈ కింది రెండు అభ్యసన ఫలితాలు చూడండి.

- వివిధ వయస్సుల ప్రజలకు, జంతువులు మరియు పక్షులకు ఆహారం, నీటి లభ్యత మరియు ఇంట్లో మరియు పరిసరాలలో నీటి వినియోగం గురించి విద్యార్థులు వివరిస్తారు.
- కుటుంబ సభ్యుల పాత్ర, కుటుంబ ప్రభావాలు (లక్షణాలు, అలవాట్లు, అభ్యాసాలు, కలసి మెలసి జీవించాల్సిన అవసరం గురించి) అభ్యాసకులకు మౌఖిక/రాత/ఇతర పద్ధతుల్లో వివరిస్తారు.

పై అభ్యసన ఫలితాలు సాధించటానికి, అభ్యాసకులు వ్యక్తిగతంగా, జంటలుగా, సమూహాలుగా పని చేయటానికి అవకాశాలు కల్పించాలి. వారు తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశీలించటాన్ని మరియు

అన్వేషించటాన్ని ప్రోత్సహించాలి. వాటి గురించి మౌఖికంగా/రాతపూర్వకంగా/ చిత్ర లేఖనంతో, హావభావాలతో వ్యక్తీకరించిన దాన్ని నమోదు చేయాలి. పిల్లలను పెద్దలతో చర్చించటానికి వేర్వేరు ప్రదేశాలను సందర్శించటానికి వారికి నచ్చిన అంశం గురించి సమాచారాన్ని సేకరించి, జట్టులో కనుగొన్న విషయాలను చర్చించటానికి అనుమతించాలి.

ఎలిమెంటరీ స్థాయిలోని అభ్యసన ఫలితాలు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు (children with special needs CWSN) మరియు వెనుకబడిన సమూహాలకు చెందిన పిల్లలతో సహా విద్యార్థులందరూ సామర్థ్యాలు జ్ఞానం మరియు నైపుణ్యాలు సమాహారంగా ఉంటుంది. ఇది ఒక వ్యక్తి ఒక పరిస్థితిలో సమర్థవంతంగా పనిచేయటానికి వీలు కల్పిస్తుంది. నైపుణ్యం వివిధ రకాల పరిస్థితులలో ఎవరైనా పని చేయటానికి వీలు కల్పించే  జ్ఞానం, నైపుణ్యాల సమర్థతను సూచిస్తుంది.

సబ్జెక్ట్‌ల ద్వారా ఆశించే ఫలితాలు సాధించడం, వాటి బోధనాభ్యసన ప్రక్రియలతో ముడిపడి ఉంటుంది. వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలకు కల్పించిన సదుపాయాలు కింది విధంగా ఉన్నాయి.

- బోధనాభ్యసన ప్రక్రియలో వారి భాగస్వామ్యాన్ని గమనిస్తూ, పరిశీలిస్తూ ఇతర పిల్లల్లాగే అభ్యసన స్థాయిలలో అభివృద్ధి సాధించే విధంగా నాణ్యమైన సమానమైన అభ్యసన వాతావరణాన్ని ఒత్తిడి లేని (stress free) విధంగా, భయరహితం (fear free)గా ఉపాధ్యాయులు కల్పించాలి (stress free) సహకరించాలి.
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను మరియు అభ్యసన వాతావరణాన్ని మార్పు చేయడం/ సవరించడం.
- వివిధ విషయాలను నేర్చుకోవడానికి అనుకూలమైన కృత్యాలను రూపొందిచడం.
- వయసు మరియు అభ్యసన స్థాయిలకు అనుగుణంగా పాఠ్యాంశాలను మరియు బోధనాభ్యసన ఉపకరణాలను / సామాగ్రిని అందుబాటులో ఉంచడం.
- తరగతి గదులను అభ్యసనానికి అనుకూలంగా మార్చుట, సముచిత నిర్వహణ, తరగతి గదులలో తగినంత వెలుతురు ఉండేలా విద్యార్థులందరికి ధ్వని, కాంతి, శబ్దం మొదలైన ప్రాథమిక అంశాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవడం.
- సమాచార మరియు సాంకేతిక (టెక్నాలజీ) (ICT), వీడియో, ఆడియో మొదలైన డిజిటల్ వనరుల వినియోగం ద్వారా అదనపు సహాయం అందించడం.
- కదలడానికి ఉపయోగపడే పరికరాలు, చాలక ఉపకరణాలు, చక్రాల కుర్చీ (wheel chair), చేతి కర్రలు (hand sticks), వైట్‌కేన్, వినికిడి పరికరాలు (audio devices), కళ్ళద్దాలు (specticles) మొదలైన వాటిని అందించడం, అబాకస్ (abacus), jayler frame సంబంధమైన పరికరాలు.

- ప్రత్యేకావసరాలు గల పిల్లలు (CSWN) బలహీనతలు గుర్తించి మిగిలిన పిల్లలకు నియోజనాలను చేసేలా విద్యార్థులు విజయవంతంగా అసైన్‌మెంట్లను పూర్తిచేయడం, కేటాయించడం మరియు తగిన విధానాన్ని ఎంపిక చేయడం, అదనపు సమయం ఇవ్వడం (additional time).
- విద్యార్థులు మాతృభాషను/ ఇంటి భాషను గౌరవిస్తూ, వారి సామాజిక సాంస్కృతిక పరిసరాలకు అన్వయించడం. (ఉదా : సంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలు మొదలైనవి).

**అన్ని భేదాలను ఎలా తుడిచిపెట్టాలనేది సమస్య కాదు, కానీ అన్ని భేదాలను చెక్కు చెదరకుండా ఎలా ఐక్యం చేయాలనేదే ! – రవీంద్రనాథ్ ఠాగూర్**

## విద్యార్థులందరూ అభ్యసన ఫలితాలను సాధించడానికి అనువైన బోధనా విధానాలు

## సమ్మిళిత తరగతులను రూపొందించుటలో ఉపాధ్యాయులపాత్ర

దివ్యాంగులు (differently abled children / handicapped) విభిన్న ప్రతిభావంతుల పిల్లలను కలుపుకొని పోయేలా మరియు ఇతర అణగారిన వర్గాలకు (other disadvantged groups) చెందిన బడిఈడు గల పిల్లలందరికి గుణాత్మకమైన విద్యను అందించే ప్రక్రియలో భాగంగా (quality teaching learning) అందించడంలో ప్రస్తుతం అమలు చేస్తున్న బోధనాభ్యసన ప్రక్రియలు (pedagogical process) ఎందుకు సత్ఫలితాలు ఇవ్వడం లేదు అనే విషయం గురించి లోతైన విశ్లేషణ, విమర్శనాత్మక విశ్లేషణ (critical analysis, deep analysis) అవసరం. సృజనాత్మక బోధన విధానాలు (innovative pedogogies) పాఠశాలల తరగతి గదులలో ఇప్పటికే ఉన్న వనరులను మరియు వినూత్న పద్ధతులను గుర్తించుట, అభ్యసనంలో పాల్గొనుట మరియు నేర్చుకునుటలో గల అడ్డంకులను / ఆటంకాలను (impediments) కూడా పరిశీలించాలి.

## జంతువుల పాఠశాల (Animal School) విశ్లేషణ కొరకు ఒక కథ

ఈ కథకు సంబంధించిన చేతి ప్రతిని (hand outs) లను ఉపాధ్యాయులందరూ చదవండి. కథ తర్వాత ఇచ్చిన ప్రశ్నల గురించి పాల్గొన్న అందరితో మీ అభిప్రాయాలను పంచుకోండి.

పిల్లలందరికి ప్రభావ వంతమైన (effective) సమ్మిళిత / సహితబోధన (inclusive teaching) ఉత్తమమైనదని ఉపాధ్యయులు గుర్తుంచుకోవాలి. ఇది పిల్లల/ విద్యార్థుల ప్రత్యేక బలాలు బలహీనతలను గమనించి తద్వారా వారి వ్యక్తిగత అభ్యసన అవసరాలను తెలుసుకోవటానికి ఉపయోగపడుతుంది. అభ్యసన ఫలితాలను పిల్లలందరు సాధించడానికి వీలుగా అభ్యాసకులందరికి సమగ్రమైన, సమర్ధవంతమైన అభ్యసన అవకాశాలను కల్పించాలి (learning opportunities). ఇందుకోసం ప్రత్యేక విద్యా బోధనా విధానాల (Specific Pedagogical Processes) నుండి సమ్మిళత/ సహిత (Incisive) బోధనా విధానాలలోనికి మారడం అవసరం. పిల్లలు పాఠశాలలో నేర్చుకొని విజయవంతం కావాలంటే వారి సాంస్కృతిక వైవిధ్యాన్ని మాత్రమే కాకుండా విభిన్నమైన సామాజిక మరియు ఆర్థిక నేపథ్యం మరియు పిల్లలు శారీరక, మానసిక మరియు మేధో లక్షణాలలోని వైవిధ్యాల్ని పరిగణనలోకి తీసుకోవాలి.

ఒకానొకప్పుడు జంతువులన్నీ నూతన ప్రపంచం కోసం వీరోచితంగా ఏదైనా చేయాలని భావించి ఒక పాఠశాలను స్థాపించాయి.

- పరుగు పందెం (running), చెట్లు ఎక్కడం (climbing trees) ఈత కొట్టడం (swimming) మరియు ఎగరడం (jumping) లాంటి కృత్యాధార విద్యాప్రణాళిక (activity curriculum) అనుసరించాయి.
- పాఠశాల నిర్వహణ సులభతరం చేయడానికి జంతువులన్ని అన్నీ సబ్జెక్టులు ఎంపక చేసుకున్నాయి.
- బాతు ఈదడంలో తన శిక్షకుని (instructor) కంటే కూడా అద్భుత ప్రతిభ ప్రదర్శించగలదు. ఎగరడంలో సాధారణ ఉత్తీర్ణత, పరుగుత్తెడంలో చాలా బలహీన ప్రదర్శన చేసింది. బాతు పరుగులో వెనుకబడడం వల్ల పాఠశాల సమయం తర్వాత కూడా పరుగు అభ్యాసం చేయాల్సి వచ్చింది. పరుగు అభ్యాసం కొరకు ఈదడం వదులుకుంది.
- ఈ విధంగా చేయడం వల్ల ఖాళీ వేళ్ళ మధ్య చర్మం కలిగిన బాతు కాలిలో గాయాలు ఏర్పడి ఈతలో సగటు మార్కులే సాధించింది. పాఠశాలలో సగటు మార్కులు సాధిస్తే చాలు కాబట్టి, మిగిలిన వారు ఎవరు ఆందోళన చెందలేదు. బాతు మాత్రం ఆందోళన చెందింది.
- కుందేలు పరుగులో అందరి కంటే మేటి. ఈదంలో కష్టించడం వల్ల కుందేలు నాడీ వ్యవస్థ దెబ్బతిన్నది.
- ఉడత చెట్లు ఎక్కటంలో నేర్పరి. ఉపాధ్యాయుడు చెట్లు ఎక్కే పాఠాలు ప్రారంభ స్థాయి నుండి మొదలు పెట్టడం వల్ల చెట్టు ఎక్కాలన్న ఆసక్తి కోల్పోయింది. ఆసక్తి కోల్పోయి కుంగుబాటుకు లోనయి శారీరకంగా అలసి చెట్లు ఎక్కడంలో సి గ్రేడు, పరుగు పందెంలో డి గ్రేడు సాధించింది.
- గద్ద ఒక సమస్యాత్మక విద్యార్థి (problem child). ఉపాధ్యాయులచే క్రమశిక్షణా చర్యలకు గురైనది. చెట్లు ఎక్కడంలో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన అక్కడికి చేరుకోవడానికి తనదైన మార్గాన్ని ఉపయోగించమన్న ఆదేశాలు లెక్కచేయలేదు / ఇష్టపడలేదు.
- ఈతలోనూ పరుగెత్తడంలోనూ కొద్దికొద్దిగా ఎగరడంలోనూ పాల్గొని ములుగు చేప / తమ్మిరి చేప (fish) సంవత్సరాంత పరీక్షలలో అత్యధిక సగటు సాధించింది.
- విద్యాప్రణాళికలో తవ్వడం (digging) మరియు బొరియలు తీయడం (borrowing) వంటి అంశాలను చేర్చలేదని ప్రైరీ కుక్కలు నిర్వాహకులతో పాఠశాల బయట ఆందోళనకు దిగాయి.

# కృత్యపత్రం

## (Work Sheet)

**కింది అంశాలను గురించి అభిప్రాయాలను పంచుకోండి.**

- జంతువులన్నీ ఒకే విధమైన సబ్జెక్టులు ఎందుకు తీసుకున్నాయి? దీనివల్ల వాటికి ప్రయోజనమేమైన కలిగిందా?
- అన్ని సబ్జెక్టులలో సగటు స్థాయి సాధించడం/సగటు కలిగి ఉండటం పాఠశాలల్లో ఆమోదయోగ్యమే! కానీ జంతువులన్నింటికీ సరిపోతుందా?
- ఉడుత చెట్టుపై నుండి కిందికి దిగడానికి ఎందుకు అనుమతించలేదని మీరనుకుంటున్నారు?
- గద్దను సమస్యాత్మక విద్యార్థిగా (problem student) ఎందుకు భావించారు?
- ప్రైరీ కుక్కలు తవ్వడాన్ని మరియు బొరియలు తీయడాన్ని విద్యా ప్రణాళికలో (curriculum) చేర్చాలని ఎందుకు కోరుకున్నాయి?

విద్యార్థులను శారీరకంగా దండించడం దూషించడం, వేధించడం వంటివి ఉండకూడదు. పాఠశాలల్లో విద్యార్థులు వివక్షతకు గురి అవుతున్నామనే భావన కానీ, భయం కానీ ఉండకూడదు. పిల్లలందరూ బోధనాభ్యసన ప్రక్రియలలో సమానంగా పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు తమ బోధనాభ్యసన ప్రక్రియలు/కృత్యాలు (Pedagogical/Teaching Learning Processes/Activities మరియు బోధనా పద్ధతులు (Teaching methodologies plans) రూపొందించుకోవాలి. అప్పుడే విద్యార్థి భయం, విసుగు లేదా ఒంటరితనానికి గురికాకుండా హాయిగా, ఆనందంగా అభ్యసిస్తున్నామనే భావన కలిగించేలా తరగతి గది వాతావరణం (class room environment) మారుతుంది. ప్రతి విద్యార్థి విద్య ప్రాథమిక హక్కుగా (fundamental right)గా పొందేలా సురక్షితమైన సమగ్రమైన వాతావరణం పాఠశాలలో కల్పించడం చాలా అవసరం.

విద్యార్థులందరూ వారు నివసించే ఆవాసప్రాంతంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను వరుసగా ఒక కి.మీ, 3 కి.మీ 5 కి.మీ దూరంలో ప్రభుత్వాలు పాఠశాలను ఏర్పాటుచేసే బాధ్యత కలిగి ఉన్నాయి. కాబట్టి విద్యార్థులందరికి పాఠశాలలు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థులందరు నాణ్యమైన విద్యను పొందే ప్రాథమిక హక్కు కలిగి ఉన్నారు. తోటి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాఠశాలకు తమను స్వాగతించడాన్ని ఇష్టపడుతారు. విద్యార్థులకు వ్యక్తిగత శిక్షణ కల్పించడం కంటే సమ్మిళిత/సహిత శిక్షణ సౌకర్యాలు కల్పించడం ఖరీదుతో కూడినప్పటికీ అది విద్యా పరంగాను మరియు సామాజిక పరంగాను అత్యంత ప్రభావవంతంగా ఉంటుందని పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. పిల్లలందరూ నాణ్యమైన విద్యనభ్యసించి విద్యావంతులైనప్పుడే ప్రయోజనం పొందుతారు. ఇది సమ్మిళిత/సహిత విద్య (inclusive education) మూల సూత్రం. పిల్లలందరి అభ్యసన అవసరాలు (Learning needs) తీర్చేలా నాణ్యమైన

బోధనను అందించడానికి పాఠశాలలు మరియు ఉపాధ్యాయులు కృషి చేయాలి/బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. విద్యార్థులు సాధించిన ప్రగతిలోని లోపాలను గురించి వివరాలు కోరినపుడు విద్యార్థులలో లోపాలు కాకుండా, బోధనాభ్యసన ప్రక్రియలో (Teaching learning process), అభ్యసన పరిస్థితులు (Learning Environment) కల్పించడంలో గల లోపాలను పరిగణలోకి తీసుకోవడానికి ఉపాధ్యాయుడు సిద్ధంగా ఉండాలని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. విద్య యొక్క పూర్తి ఉద్దేశ్యం / సంపూర్ణ లక్ష్యం సమ్మిళిత పాఠశాలలను/ సహిత పాఠశాలలను (inclusive schools) నెలకొల్పడం/స్థాపించడంతోపాటు సమ్మిళిత సమాజాలను (inclusive societies) ఏర్పాటు చేయడం అని మనం అర్థం చేసుకోవాలి.

**చర్చనీయాంశాలు**

- పిల్లలందరూ సాధారణ పాఠశాలలకు హాజరు కావడానికి గల ఇతర కారణాలు గురించి మీరు ఆలోచించగలరా?
- విద్యార్థులందరు విద్యను అభ్యసించడం అనేది సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో ఎలా సహాయపడుతుందో చిన్న చిన్న జట్లలో చర్చించండి.

నియతంగా (formally) అనియతంగా (informally) వారి స్వంత సామాజిక పరస్పర చర్యల ఫలితంగా ఉపాధ్యాయులు అనుకోకుండా లింగ సబంధిత/ఆధారిత వైఖరులను ప్రేరేపిస్తారు. కాబట్టి ఉపాధ్యాయులందరూ తరగతి గదుల్లోకి ప్రవేశించినప్పుడు వారి సొంత పక్షపాతాలను (own biases) నమ్మకాలను (beliefs) వదిలి వేయాలి. బాలికలు, ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగలవంటి అట్టడుగు వర్గాలవారు తమ స్వంత అభ్యసన పరిసరాల నుండి వేరు చేయబడ్డామని భావిస్తారు. ఎందుకంటే, పాఠ్యాంశాలలో ఉండే సారాంశాన్ని గుర్తించలేకపోవడం పాఠ్యపుస్తకాలలో కూడా ఒకే పక్షపాతంతో కూడిన మూసపోత విధానాలు ఉండటం, స్త్రీల పాత్రలు స్తబ్దంగా ఉన్నట్లు పురుషుల పాత్రలు చాలా చురుకైనవిగా ఉన్నట్లు చూపడం, విధులు మరియు ఏవైనా పనులను అప్పగించడంలో ఉపాధ్యాయుల వివక్ష పూరిత వైఖరి, అవమానకరమైన భాషను ఉపయోగించడం మొదలైనవి కారకాలుగా ఉంటాయి. ఇటువంటి వైఖరుల వల్ల వారి ఆత్మగౌరవం సన్నగిల్లడం మరియు ఒంటరితనానికి లోనైన భావనను కలిగిస్తాయి. ఇది తరగతి గదిలో వారు పాల్గొనే స్థాయిని ప్రభావితం చేస్తుంది. కావున ఇలాంటి పరిస్థితులల్లో ఉపాధ్యాయులు అర్థవంతమైన పాత్రను పోషించాల్సి ఉంటుంది. పిల్లలందరూ/విద్యార్థులందరూ బోధనాభ్యసన ప్రక్రియలో పాల్గొనేలా బోధనాభ్యసన వాతావరణాన్ని ఉపాధ్యాయులు కల్పించాలి/సృష్టించాలి. బాల బాలికలందరూ అభ్యసన ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా చూడాలి. ఉపాధ్యాయులు మొదట పాఠశాల కార్యక్రమాలన్నింటిలో గల లింగ వివక్షతను (Gender discrimination) గుర్తించి, ఆ తర్వాత తరగతి గదిలో మరియు తరగతి గది వెలుపలి కార్యక్రమాలగురించి ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. ఇలాంటి ప్రయత్నాలు బాలికలతో సహా విద్యార్థులందరు తమ అభిప్రాయాలను, అనుభవాలను పంచుకోవడానికి, ఇప్పటికే ఉన్న పక్షపాతాలను, మూస పద్ధతులను గురించి ప్రశ్నించడానికి చర్చల ద్వారా తగిన పరిష్కారాలను కనుగొనే వీలుకల్పించే వాతావరణం సృష్టించాలి.

**చర్చనీయాంశాలు**

- లింగ వివక్ష లేకుండా విద్యార్థులందరితో కలిసి మెలసి పనిచేసే ప్రవర్తనను పెంపొందించడానికి ఉపాధ్యాయుడు ఏమి చేయవచ్చో గ్రూపులలో చర్చించండి.

## పాఠశాల ఏర్పాట్లు / రూపకల్పన

### సమ్మిళిత విద్య / సహిత విద్య

### (Inclusive Education)




- పిల్లలకు అనుకూలంగా/ సరిపోయేవిధంగా వ్యవస్థను మార్చడం.
- పిల్లలు విభిన్నంగా ఉంటారని నమ్మడం/అంగీకరించడం.
- విభిన్న సామర్థ్యాలు, జాతులు, వయస్సులు, లింగాలు నేపథ్యాలను కలిగి ఉంటారని గుర్తించడం.

**ఉపాధ్యాయుల నైపుణ్యాలు (Teachers Skills)**

**వైవిధ్యాన్ని అంగీకరిస్తూ బోధనలో మమేకం కావడం**

- అభ్యాసకులలో/పిల్లలలో/విద్యార్థులలో ఉన్న వైవిధ్యాలను గుర్తించడం పై సున్నిత దృక్పథం కలిగి ఉండడం – వారి బలాలు బలహీనతలు తెలుసుకోవడం, వారి అభిరుచులను మరియు ఆసక్తులను వారి యొక్క వైకల్యాలను గురించి తెలుసుకోవడం.
- అభ్యాసకులలో సామాజిక సాంస్కృతిక (socio, cultural) ఆర్థిక మరియు శారీరక వైరుధ్యాలను అంగీకరించడం–విద్యార్థుల సాంఘిక నేపథ్యాలు సంప్రదాయ/ సాంస్కృతిక పద్ధతులు అవగాహన చేసుకోవడం, అర్థం చేసుకోవడం.
- వైవిధ్యాలను ప్రశంసించడం మరియు వాటిని వనరుగా స్వీకరించడం? విద్యా ర్థుల యొక్క వైవిధ్యమైన సందర్భా లను మరియు జ్ఞానాన్ని, బోధనాభ్యసన ప్రక్రియ లలో వినియోగించడం.
- విభిన్న అభ్యసన అవసరాలను గ్రహించి వ్యవహరించేలా సహానుభూతి చెందడం? అభ్యసన శైలులను పరిగణనలోకి తీసుకొని, తదను గుణంగా స్పందించడం.
- అభ్యాసకులకు వివిధ ఎంపికలను (various options) కల్పించేలా వనరులను

> సమ్మిళిత/సహిత విద్యా (RPWD చట్టం 2016 (Rights of Persons with Disabilities, 2016) ఇటీవల అమలులోకి వచ్చింది. ఇది సమ్మిళిత విద్యను ప్రోత్సహిస్తుంది. ఇది సమ్మిళిత విద్యను ఈ విధంగా నిర్వచించింది. సమ్మిళిత విద్య అనగా వైకల్యాలు లేని మరియు వైకల్యాలుగల విద్యార్థులందరు కలిసి నేర్చుకునే బోధనా విధానం రకరకాల వైకల్యాలు గల విద్యార్థులందరు అభ్యసించే బోధనాభ్యసన ప్రక్రియను కల్పించడం.

సమీకరించే సామర్థ్యం ముద్రిత మరియు డిజిటల్ రూపాలలో ఉన్న వివిధ వనరులను గుర్తించడం మరియు ఉపయోగించడం, సమీప పరిసరాలలో దొరికే తక్కువ ఖర్చుతో కూడిన సామగ్రి, కళాఖండాలు (Astute feet's) అభ్యసనకు పనికొచ్చే/దోహదపడే సమాన ప్రదేశాలు మద్దతునిచ్చే (supporting) మానవ వనరులను గుర్తించి వాటిని ఉపయోగించడం మరియు మద్దతు తీసుకోవడం.

- అభ్యసన మద్దతు కొరకు సాంకేతికతను వినియోగించడం – వివిధ రకాల యాప్‌లను వినియోగించడం. ఉదాహరణకు గూగుల్ ఆర్ట్ అండ్ కల్చర్, గూగుల్ స్కై, గూగుల్ ఎర్త్ వివిధ సుబ్జెక్టుల నిర్ధిష్ట యాప్ లు, జియో జీబ్రా, మక్స్ ఆఫ్ మాథ్ మరియు గూగుల్ speak.
- వ్యక్తుల మధ్య పరస్పర సంబంధాలు అంతర్గత/జీవన నైపుణ్యాలతో వ్యవహరించడం – శ్రవణ నైపుణ్యాలు (skills or listening), ప్రతిస్పందిచడం (responding) చర్చలకు చొరవ తీసుకొని నిర్వహించడం (initiating and mainitaining conversations) సానుకూల గౌరవం (positive regard) సానుకూల శారీరక భంగిమ (body apperance) సానుకూల హావభావాలు ప్రదర్శించడం

**చర్చనీయాంశాలు**

- వివిధ నేపథ్యాలను దృష్టిలో పెట్టుకొని బోధించే మీ విద్యా ప్రణాళిక పై నైపుణ్యాలతో ప్రయత్నించారా?
- తరగతిలోని విద్యార్థులందరు అభ్యసన ప్రక్రియల్లో సమానంగా పాల్గొనడానికి మీరెలాంటి బోధనాభ్యసన నైపుణ్యాలను ఉపయోగిస్తారు?

లింగ సున్నితత్వ విద్యా (Gender - Sensitivity Education) జ్ఞాన నిర్మాణానికి ఉన్న పలు అవరోధాలలో /ఆటంకాలలో లింగ సున్నితత్వం ముఖ్యమైన సమస్య. లింగ సున్నితత్వం అనే ముఖ్యమైన బోధనా అవరోధాన్ని ఉపాధ్యాయులు తమ బోధనాభ్యసన ప్రక్రియల్లో ఏకీకృతం / మిళితం (combine) చేయాలి. సానుకూల వైఖరితో వివిధ సాంఘికీకరణ (socialization) ప్రక్రియల ద్వారా లింగ వివక్ష ధోరణులను/వైఖరులను విద్యార్థులు అవగాహన చేసుకునే విధంగా ఉపాధ్యాయులు సౌలభ్యకర్తలుగా (facilitators) గా వ్యవహరించాలి. విద్యా ప్రణాళిక (curriculum) మరియు పాఠ్య ప్రణాళిక (syllabus) బోధనాభ్యసన ప్రక్రియలలో లింగ వివక్షతతో కూడిన అంశాలను ఉపాధ్యాయులు గుర్తించాలి. పాఠ్యాంశాలలో స్త్రీ పురుష పాత్రలకు సంబంధించిన పక్షపాతాన్ని (biases) గుర్తించాలి. భాషల పట్ల పక్షపాత వైఖరి గలదేమో చూడాలి. రాజకీయ, ఆర్థిక, సామాజిక కార్యకలాపాలలో స్త్రీలు, మహిళలు పాల్గొనే అంశాలు గుర్తించాలి.

- వివిధ సబ్జెక్టుల బోధనాభ్యసన ప్రక్రియలలో సమ్మిళిత విద్యను ప్రోత్సహించడం.

అభ్యాసకుడిగా నేను (myself as a learner) అనే ఆరు వాక్యాలను/ప్రకటనలను స్వయంగా/స్వతంత్రంగా సూచించడం.

నేను నిదానంగా/నెమ్మదిగా నేర్చుకుంటాను. ఎప్పుడంటే ..................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

నేను వేగంగా నేర్చుకుంటాను. ఎప్పుడంటే ...............................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

పాఠ్య పుస్తకాల నుండి నేర్చుకోవడమనేది ...............................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

సమూహాలు (గ్రూపుల) నుండి నేర్చుకున్నది ఏమిటంటే ................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

నేను ఒకరి నుండి బాగా నేర్చుకున్నాను. వారు ఎవరంటే ................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

నేను నేర్చుకోవడాన్ని ఆనందించాను. ఎప్పుడంటే .....................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

ప్రతి ప్రకటన/వాక్యం గురించి మీ ప్రతిస్పందనలను (Responses) పెద్ద సమూహంతో పంచుకోండి. విజయవంతంగా/ఫలవంతంగా నేర్చుకోవడానికి మనందరికీ మనదైన సొంత శైలి ఉందని స్పష్టంగా

అర్థమవుతోంది. పై అభ్యాసాన్ని మీ తరగతిలోని విద్యార్థులతో కూడా చేయించినపుడు అభ్యాసకులుగా వారిని గురించి సమగ్రంగా తెలుసుకోవడానికి మరియు తదనుగుణంగా బోధనకు ప్రణాళిక సిద్ధం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. పై వాక్యాలను మౌఖికంగా గానీ, రాత పూర్వకంగా గానీ మీ విద్యార్థుల ప్రతిస్పందనలను అడగండి.

**భాషల బోధనలో సమ్మిళిత/సహిత శిక్షణ (Inclusion in Teaching of Languages)**

కొంతమంది పిల్లలకు భాషలు నేర్చుకోవడంలో కొన్ని ఇబ్బందులు ఉంటాయి. అలాంటి ఇబ్బందులను/ సమస్యలను అధిగమించడానికి ఉపాధ్యాయులు తగిన వ్యూహాలు అనుసరించాలి. అవి ...

- పిల్లలందరికి ఉపయోగపడేలా నిజ జీవిత పరిస్థితులను పాఠ్యాంశాలలో చేర్చాలి.
- ఏ ప్రాంతంలోనైనా ఒకటి కంటే ఎక్కువ భాషలు మాట్లాడుతున్నట్లైతే ఎక్కువ మంది ఇష్టపడి మాట్లాడే మెజారిటీ భాషను ఎంపిక చెయ్యాలి.
- సంకేత భాష మరియు బ్రెయిలీ లిపిలను (sign languages and braille script) గురించి విద్యార్థులందరికి అవగాహనచేస్తూ వాటి పట్ల సున్నిత దృక్పథం కలిగేటట్లు చేయడం.
- మౌఖిక / మాట్లాడే భాషను ఉపయోగించే సందర్భంలో ఎదురయ్యే ఇబ్బందులను భర్తీ చేయడానికి / పరిష్కరించడానికి (compensate) ప్రత్యామ్నాయ ప్రసార వ్యవస్థలను గురించి (to now about alternative communication systems) తెలియజేయాలి.
- రాయడంలో / రాతలో ఇబ్బందులేదుర్కొనే పిల్లల కొరకు సమాచార సాంకేతికతను (Information and Communication Technology) వినియోగించడం.
- కొంతమంది పిల్లలకు రాత పూర్వక సమాచారం (Written information) వ్యాఖ్యానించుట కొరకు (interpretation) వివరించుట కొరకు మద్దతు / సహకారం (support) అవసరం.
- కొంతమంది పిల్లలకు (అంధులకు) సుదీర్ఘమైన ప్రకరణాలను/వ్యాసాలను బ్రెయిలీ సమాచారం దృశ్య పరికరాల ద్వారా అభ్యసించేటప్పుడు/నేర్చుకునేటప్పుడు, ఎక్కువ సమయం కేటాయిస్తూ వ్యక్తిగతంగా శ్రద్ధను చూపడం అవసరం. బ్రెయిలీ లిపిలో ఉండే లిపిని చదవడం, గుర్తుంచుకోవడం మరియు వాక్యాలను, పదాలను సమూహంగా చేసి సంశ్లేషణ (synthesis) చేయడం అంత సులభం కాదు. కాబట్టి చూపు / దృష్టి సంబంధమైన (visual impairment) వైకల్యం కలిగిన విద్యార్థులు (దివ్యాంగులు) బ్రెయిలీ లిపిలో ఉండే సమాచారాన్ని తెలుసుకోవడానికి మరింత అదనపు సమయం అవసరం కాబట్టి మద్దతు అందించాలి.
- శ్రవణం/వినికిడి లోపం గల (hearing impairment) గల పిల్లలతో/విద్యార్థులతో పనిచేసే ఉపాధ్యాయులు మరియు ఇతరులు ఆ పిల్లలకు నూతన పదజాలం (new vocabulary) అర్థం చేసుకోవడానికి, పదాల మధ్య ఉండే భేదాలను గుర్తించడానికి, పదాల యొక్క బహుళ అర్థాలను

(multiple meanings of words) గుర్తించడానికి, అర్థం చేసుకోవడానికి వారికి అవసరమైన మద్దతును అందించాలి.

- కొద్దిమంది పిల్లలు వాక్యాలను వ్యాకరణపరంగా మరియు సరైన అర్థం వచ్చేటట్లుగా తయారు చేయడం చాల కష్టంగా భావిస్తారు. వ్యాకరణవినియోగం (Grammar usage), (భూతకాలం) (Past tense), సర్వనామాలు Preposotions) , విభక్తులు (Parts of Speech), కర్తరి (Active voice), కర్మణి (Passive voice), వాక్యనిర్మాణంలో కూడా కొన్ని సవాళ్ళను (Challenges) ఎదుర్కొంటారు. ఈ ఇబ్బందులను అధిగమించడానికి ఉపాధ్యాయులు వాక్య నిర్మాణం (sentence construction) ఆలోచనలు, భావనల మధ్య (ideas and concepts) సంబంధం కలిగించడం ఆలోచనలను క్రమబద్ధీకరించడం (organising throughts) / క్రమపద్ధతిలో ఉంచడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి.
- బుద్ధి మాంద్యంగల విద్యార్థులు/అభ్యాసకులతో పని చేసే ఉపాధ్యాయులు మరియు ఇతరులు, మౌఖిక భాష / మాట్లాడేభాష (orgal langauge) (వినడం, ఆలోచనలు వ్యక్తపరచడం/లేదా మాట్లాడడం) మరియు ఉచ్చారణ (pronunciation) (సరళంగా, వేగంగా, సమగ్రంగా మాట్లాడే చదవడం (speak fluently and coherently) సంకేతికత, గూఢ లిపిని అనువదించడం శాబ్దిక పరిజ్ఞానం/ధ్వని జ్ఞానం (phonetic knowledge) మరియు పదాల గుర్తింపు) మొదలైన సమస్యల గురించి సహాయం అందించాలి.
- భాషావగాహన / భాషను పూర్తిగా అవగాహన చేసుకోవడం (langauge comprehension), నూతన పదజాలం (new vocabulary), వాక్య నిర్మాణం (sentence structure) ఒకే పదానికి విభిన్న అర్థాలు/నానార్థాలు, భావనలు (words with different meanings and concepts) ఉంటాయి. కాబట్టి ప్రధానంగా వేగంగా ఉపాధ్యాయుడు ఏదైనా ఒక విషయాన్ని చెప్పేటప్పుడు తరగతి నోట్స్‌ను రాసేటప్పుడు విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కోవచ్చు. కొందరు పిల్లలు ఆలోచనలను క్రమబద్ధీకరించుకునేటప్పుడు, పునర్విమర్శ/సమీక్షలు (revisions) పదాలను ఉ చ్ఛరించేటపుడు/లేదా ఒక కథను క్రమపద్ధతి ప్రకారం చేసేటప్పుడు కన్ను చేతి సమన్వయంతో (eye-hand co-ordinations) చేసే కృత్యాలు చేస్తున్నప్పుడు, అస్పష్టమైన చేతిరాత, వర్ణ క్రమదోషాలు/అక్షరదోషాలు (spelling) లాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారని ఉపాధ్యాయులు దృష్టిలో ఉంచుకోవాలి.

**గణిత బోధనలో సమ్మిళిత శిక్షణ (Inclusion in Teaching of Mathematics) :**

పిల్లలందరూ, ముఖ్యంగా అభ్యసనంలో వెనుకబడ్డ విద్యార్థులు జ్ఞానాన్ని పొందడం, అవగాహన చేసుకోవడంలో గల ఇబ్బందులను అధిగమించడానికి సులభమైన/సరళీకృత భాషను ఉపయోగించడం (simplification of language) స్పర్శ సామగ్రి (Touche material) ఉపయోగించడం జామితీయ భావనలను

(Geometry Concepts) బోధించడానికి అభ్యసన సామగ్రి వినియోగించడం, సమస్యలను సాధించేటప్పుడు గణనలు చేయడం (making caluclations while solving schemes) వంటి కార్యక్రమాలు నిర్వహించాలి. గ్రాఫులు (Graphs) పట్టికలు (tables), బొనచార్టుల ద్వారా డేటాను వివరించే అభ్యసన సందర్భాలలో విద్యార్థులకు అదనపు మద్దతు ఇవ్వాల్సిన అవసర ముంటుందని ఉపాధ్యాయులు గుర్తించాలి. మౌఖిక/నోటి లెక్కలు (orgal maths) సాధించేటప్పుడు లేదా మనోగణితానికి (mental maths) సంబంధించిన గణనలు/ లెక్కలు చేసేటప్పుడు కొందరు విద్యార్థులకు సహాయం/మద్దతు (support) అవసరం కావచ్చు. విద్యార్థుల పరిమాణాత్మక (quantitative) అమూర్త భావనలను (abstract concepts) అర్థం చేసుకోవడంలో ఇబ్బందులను/అవరోధాలు అధిగమించడానికి ICT ని ఉపయోగించవచ్చు.

ఉపాధ్యాయులు మరియు ఇతరులు దృష్టిలోపం గల పిల్లలతో పని చేసేసంధర్భంగా ఆ పిల్లలలో ప్రాదేశిక/అంతరాల (spatial) భావనలు (concepts) అభివృద్ధి చేయడానికి మరియు వాటి మధ్య సంబంధం ఏర్పాటు చేయడం, త్రిమితీయ వస్తువులను (then dimensions objects) ద్విమితీయ వస్తువులుగా (two dimensions objects) గా మార్పుచేయడం, గణిత ప్రక్రియలలో ప్రత్యేక గుర్తులను (special characters) ఉపయోగించే/వినియోగించే ప్రత్యేక నైపుణ్యాన్ని పెంపొందించడానికి మద్దతు/సహకారాన్ని అందించాలి. ఈ పిల్లలు గణితంలో ముద్రించిన అంశానికి సంబంధించిన ఆడియో రికార్డింగులను, వివరించడంలో (ఉదాహరణకు–సమీకరణాలు euqations) ఇబ్బందులు ఎదుర్కొంటారు. గణితం అంశాన్ని (mathematical text) ఉన్నది ఉన్నట్లుగా రాయడానికి (transacting) మరియు చదవడానికి ప్రాదేశిక అమరిక (spatial arrangement) కలర్ కోడింగ్ వల్ల బ్రెయిలీ లిపిలో ఇచ్చిన అంశాన్ని చదువడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. గణితానికి సంబంధించిన Nemeth (నెమెత్) లేదా ఇతర ఏవైనా కోడ్ లు నేర్చుకోవడంలో ఇబ్బంది తొలగించడానికి వారికి అదనపు సహాయాన్ని అందించాలి.

వినికిడి లోపం గల (hearing impairment) ఉన్న పిల్లలతో పనిచేసే ఉపాధ్యాయులు మరియు ఇతరులు భాషాపరమైన అభివృద్ధిలో ఆలస్యం (delay in imguistic growth) వల్ల సాధారణ పదజాలం (general vocabularly) మరియు గణితం యొక్క సాంకేతిక పదజాలం (పరస్పర (reciprocal), రేఖీయ learner మొదలైన పదాలు), పదజాలం అర్థం చేసుకోవడం (గణితం సమస్యల యొక్క అర్థాన్ని వివరించడంలో అనేక పదాలు ఉపయోగించడం, వడ్డీ, పట్టిక, అప్పు, కోణం, ఘనపరిమాణం శక్తి బిందువు మొదలైన విలక్షణమైన (distinguishing) బహుళ అర్థాలు గల (multiple meanings) పదాలను అవగాహన చేసుకోవడంలో గల) ఇబ్బందులను తొలగించాలి. విద్యార్థులు లిప్ రీడింగ్ (lip-reading) చేసే సందర్భాలలో కొన్ని గణిత పదాలు (tens and tenths, sixty and sixteen మొదలైన) మధ్యన తేడాను గ్రహించడంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారు. సమస్యలను సాధించడంలో సరియైన ప్రక్రియలను అనువర్తించడానికి, మనం ఎంపిక చేసుకునే జ్ఞానాత్మక రంగానికి చెందిన పరిమిత వ్యూహాలు వల్ల (limited use of congnitive strategies).

బుద్ధి మాంద్యం (cognitive impirment) గల పిల్లలు సంఖ్యాక్రమాలను (sequencing) గుర్తించడం, క్రమపద్ధతిలో సమస్యను సాధించడం స్థాన విలువలు వంటి విషయాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

గణితంలో గణనలు (competitions) లెక్కలు (calculations) సంఖ్యలను తారుమారు చేయడం (number reversals), సమస్యలను చూసి రాయడం (copying problems) + మరియు x వంటి గణిత గుర్తులను గుర్తించడంలో గందరగోళం (confusions in operational symbols) వివిధ గణిత ప్రక్రియల వరుస క్రమాన్ని గుర్తించడంలో స్పష్టంగా కనిపిస్తాయి. బీజ గణితం (algebra) పూర్ణ సంఖ్యలు (integers) వంటి అమూర్త భావనలను (abstract concepts) ను సంపూర్ణంగా అవగాహన చేసుకోవడంలో, జ్యామితిలో (geometry) ఉన్న వివిధ ఆకారాలను గుర్తించడంలో, పద సమస్యలు (word problems) అవగాహన చేసుకోవడంలో దిశానిర్దేశం (directionality) లేకపోవడం వల్ల పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటారు.

**పరిసరాల విజ్ఞానం (Environment Science) మరియు విజ్ఞాన శాస్త్ర బోధనలో (Science) సమ్మిళిత/సహితా విద్య (inclusion).**

తరగతి గదిలో తరగతిబయట జరిగే కృత్యాలు, ప్రయోగాలు చేసే సందర్భాలలో కొందరు విద్యార్థులకు చేతితో చేసే పనులకు సంబంధించి (related to manipulation skills) ఇబ్బందులు ఎదుర్కొంటారు. కాబట్టి వీరికి అదనపు మద్దతు అవసరం. ఇలాంటి విద్యార్థులకు ప్రత్యామ్నాయ పద్ధతులు లేదా వారికి సరిపోయే కృత్యాలు అవసరమయ్యే సామగ్రి, ఐ.సి.టి ఉపయోగించడం పెద్దవారు లేదా తోటి వారి సహాయం, అదనపు సమయం కేటాయించడం, సులభంగా అవగాహన కాని పాఠాలను అవగాహన కల్పించడం, సహాయం చేయడం వంటి కార్యక్రమాల ద్వారా వారికి ప్రయోజనం చేకూరుతుంది.

దృష్టిలోపం గల విద్యార్థులకు నల్లబల్లపై రాసిన సమాచారం, ప్రదర్శనలు (demonstrations) ప్రజెంటేషన్లు, గ్రాఫిక్స్ మరియు చిత్రాలు, ప్రయోగాలు, శారీరక భద్రత కలిగిన ముక్తమైన మరియు కష్టతరమైన అంశాలను దృశ్య రూపాలుగా, విషయాలుగా వారికి అందజేసే సంధర్భంగా వాటిని అర్థం చేసుకోవడంలో సహాయాన్ని అందించాలి. వీటి కొరకు మరి కొంత అదనపు సమయం కూడ అవసరం కావచ్చు.

- అమూర్త భావనల మధ్య సంబంధాలను అవగాహన చేసుకోవడానికి అమూర్త పదాలను అర్థం చేసుకోవడానికి వినికిడి లోపం గల పిల్లలకు ఉపాధ్యాయుల మద్ధతు/సహకారం అవసరం, కిరణజన్య సంయోగక్రియ (micro organisms), అలవాటు (habitat), సూక్ష్మజీవులు వంటి (micro organisms) విజ్ఞాన శాస్త్ర భావనలను దృశ్యరూపంలో చూపిస్తేనే వారు అవగాహన చేసుకుంటారు. ఒకే మితి (dimensions) కలిగి ఉన్న వస్తువులను పోల్చడం (ఉదా:– పరిమాణం) కంటే ఒకటి కంటే ఎక్కువ మితులు (dimensions) (ఉదాహరణకు ఎక్కువ మితులు ఉన్న వస్తువుల మధ్య సంఖ్య, పరిమాణం, ఆకారం, రంగుల ఆధారంగా) ఉన్న వస్తువులను పోల్చడం చాలా కష్టం.
- బుద్ధి మాంద్యంగల పిల్లలకు సరైన అవగాహన కోసం సాంకేతిక భాషను అర్థం చేసుకోవడం మరియు భావనల మధ్య (ఉదాహరణకు ఒత్తిడి మరియు శక్తి మధ్య) అర్థవంతమైన అనుసంధానాన్ని ఏర్పరచడం అవసరం. అమూర్త భావనల ప్రణాళిక, నిర్వహణ, క్రమ అమరిక

(sequencing) మరియు సాధారణీకరించడం మొదలైనవి అవగాహన చేసుకోవడానికి వారికి సహకారం/మద్దతు అవసరం.

**సాంఘిక శాస్త్రాల బోధనలో సమ్మిళిత విద్య**

- పరిసరాల విజ్ఞానం (EVS) మరియు సాంఘిక శాస్త్రాలలో అభ్యసన ఫలితాలు సాధించడానికి కొంతమంది పిల్లలకు ముద్రించిన అంశాలను గుర్తించడానికి ఆడియో టేపులు Diary పుస్తకాలు (ముద్రిత పుస్తకాలకు ప్రత్యామ్నాయంగా ఉండే ఆడియో పరికరాలు, రాతపనిలో సహకరించడానికి ప్రత్యామ్నాయ కమ్యూనికేషన్ పద్ధతులైన ICT లేదా ప్రసంగం (speech) దృశ్య రూపంలో సమాచారాన్ని నిర్వహించడానికి అవసరమయ్యే విషయం (content) మరియు కృత్యాలు విద్యా సంబంధమైన సామగ్రి వినియోగించాలి. వివిధ భౌగోళిక అంశాలు, లక్షణాలు మరియు పర్యావరణాన్ని అర్థం చేసుకోవడానికి కొంత సహాయం అవసరమౌతుంది. స్పర్శ ద్వారా గుర్తించగలిగే రేఖా చిత్రాలు/పటాలు (tactile diagrams) మాట్లాడే పుస్తకాలు (talking books) బ్రెయిలీ పుస్తకాలు మొదలైన వనరులను వినియోగించవచ్చు.
- భౌగోళిక అంశాలకు సంబంధించిన పదాలు మరియు భావనలు దృష్టిలోపాలు గల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఉపాధ్యాయులు జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. (ఉదాహరణకు అక్షాంశాలు, రేఖాంశాలు, దిక్కులు/దిశలు మరియు పటాలు, గ్రాఫ్‌లు రేఖీయ దృశ్యవర్ణనలు మ్యాపులు, మ్యాపులు చదవడం, గ్రాఫ్‌లు, చిత్రాలు, పెయింటింగ్స్ శాసనాలు వంటివి స్మారక చిహ్నాలను గురించి తెలుసుకునే క్రమంలో వాడే గుర్తులు మొదలైనవి వినియోగించేటప్పుడు ఉపాధ్యాయులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలి.
- దృష్టిలోపం గల పిల్లలకు పర్యావరణం (environment) మరియు అంతరిక్షం (space) పరిశీలనలకు, భూమి, వాతావరణం (climate) వృక్ష సంపద (vegetation) మరియు వన్య ప్రాణుల పరిశీలన, అవగాహన, భావనలను ఏర్పాటు చేసుకోవడానికి, తెలుసుకోవడానికి సహాయం అవసరం పరామర్శ/సూచనల (reference) కొరకు విద్యార్థులకు అవసరమయ్యే సామగ్రి వర్ణక్రమ జాబితాలు (spelling lists) అధ్యయన ప్రశ్నలు (study questions), ముఖ్యమైన రెఫరెన్సులు ............ అందించవచ్చు. విద్యార్థులు సంప్రదించడానికి వీలుగా అదనపు సమాచారం ఎక్కువగా స్పర్శతో తెలుసుకోవడానికి వీలుగా ఉండే రూపంలో, చిత్రించిన రూపాలతో అందజేయవచ్చు. సాంకేతిక పదజాలం (technical terms and termiologies) అవగాహన చేసుకోవడం/అర్థం చేసుకోవడం, అమూర్త భావనలను గ్రహించడం, నిజాలు/వాస్తవాలు (facts), పోలికలు (comparisons), కార్యా కారణ సంబంధాలు (cause effect relationships) మరియు సంఘటన కాలక్రమం (chronology of events) మొదలైన వాటిని

అర్థం చేసుకోవడానికి వినికిడిలోపం గల పిల్లలకు సహకారం అవసరం. చరిత్ర మరియు పౌరశాస్త్రంలో ఎక్కువగా ముద్రించబడిన సమాచారాన్ని (పాఠ్య పుస్తకంలోనివి, రెఫరెన్స్ పుస్తకాలలోనివి) చదవడంవల్ల వారికి బాగా ఉపయోగపడుతుంది. ఉదాహరణకు/దృష్టాంతాలు (illustrations) పటాలు (charts) మరియు గ్రాఫ్‌లను బుద్ధిమాంద్యం గల పిల్లలు అవగాహన చేసుకోవడం కష్టం. సుధీర్ఘ వ్యాసాలనుండి కావలసిన సమాచారం (గ్రహించడం/అవగాహన చేసుకోవడం అభ్యసనంలో వెనుక బడిన విద్యార్థులకు సవాలుగా ఉంటుంది. సంఘటన వరుస క్రమాన్ని గుర్తుంచుకోవడం వాటిని సాధారణీకరించడం మరియు పాఠ్యపుస్తకాలలోని సమాచారాన్ని పరిసరాలతో అనుసంధానించడం అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థులకు సమస్యాత్మకం అని ఉపాధ్యాయులు భావించాలి. కొంతమంది పిల్లలు తమకున్న పరిమిత సామర్థ్యం వల్ల అమూర్త భావనలను అర్థం చేసుకోలేరని ఉపాధ్యాయులు గ్రహించాలి.

### సమ్మిళిత అభ్యసనాన్ని వాతావరణాన్ని మదింపు/మూల్యాంకనం చేయడం (Assesement of Inclusive Environment)

మునుపటి విభాగంలో మీరు విభిన్న అభ్యసన అవసరాలు (diverse learning needs) గల పిల్లలకు/విద్యార్థులకు అనుకూలమైన సహిత/సమ్మిళిత తరగతి గదిని (inclusive classroom) రూపొందిచుటలో మీకు సహాయపడటానికి కొన్ని ఆలోచనలు (ideas) /భావాలు మరియు ఉదాహరణలు తెలుసుకున్నారు/ఈ విభాగం సహిత/సమ్మిళిత విద్యను అందించే తరగతి గదిలో మదింపు/మూల్యాంకన ప్రక్రియలను ఏ విధంగా అమలు పరచాలో మీకు కొన్ని సూచనలు అందిస్తుంది. మదింపు ప్రక్రియలు అమలు చేయడానికి నూతన విధానాలు/మార్గాలు అభివృద్ధి చేయడాన్ని ప్రోత్సహిస్తుంది. ఉపాధ్యాయులుగా మీరు మీ పాఠ్యాంశాల బోధనాభ్యసన ప్రణాళికలు రూపకల్పన చేసే సందర్భంలోనే పాఠ్యాంశ బోధనలోనే మూల్యాంకనం కూడ అంతర్భాగంగా ఉండే విధంగా చూసుకోవాలి. అలా చేయడం ద్వారా ఒక క్రమపద్ధతిలో పాఠ్యాంశబోధన చేయడానికి ప్రణాళిక రూపొందించుకోగలరు. పాఠ్యాంశబోధన చివరలో జరిగే మూల్యాంకనం ద్వారా మీరు బోధన లక్ష్యాలను ఎంతమేరకు సాధించారో తెలుసుకోవచ్చు.

**NFC - 2005 ప్రకారం మూల్యాంకనం అంటే ...**

- విద్యార్థులను భయపెట్టి/బెదిరించడం ద్వారా అభ్యసనం జరుగుతుందని భావించరాదు.
- నిధానంగా నేర్చుకునే వారు (slow learners) చురుకైన/తెలివైన వారు (bright students) మరియు సమస్యాత్మకమైన వారు (problem children's) అని వర్గీకరించరాదు. ఇలా వర్గీకరించడం వల్ల/వేరుచేయడం వల్ల పిల్లలు బోధనాభ్యసన ఉద్దేశాన్ని తప్పుగా అర్థం చేసుకొని అభ్యసనానికి దూరమయ్యే ప్రమాదముంది.

మిశ్రమ అభ్యసన సామర్థ్యం గల విద్యార్థుల సమూహం కోసం (mixed ability group) ఒకే ప్రశ్నకు వైవిధ్యమైన ప్రతిస్పందనలు (varied responses) ఇచ్చే విధంగా ప్రోత్సహించాలి. ప్రశ్న అడిగిన తరువాత విద్యార్థులు ప్రతిస్పందించడానికి చిన్న విరామం మరియు ప్రతిస్పందించడానికి/జవాబు చెప్పడానికి తగినంత సమయం ఇవ్వాలి. బోధనాభ్యసన సందర్భంగా విషయాలను వివరించడానికి ఉపయోగించిన కృత్యాలను కూడ మూల్యాంకనం కోసం మళ్ళీ ఉపయోగించుకోవచ్చునని గమనించాలి/గుర్తుంచుకోవాలి. విద్యార్థులు సమాధానాలు చెప్పడానికి/ ఎన్నుకోవడానికి వెసులుబాటు కల్పించాలి. జ్ఞప్తికి తెచ్చుకొని జవాబు చెప్పే కంటే ఇచ్చిన సమాధానాలలో గుర్తించడం, సరైన సమాధానానికి రంగు వేయడం, కత్తిరించడం మరియు అతికించడం, జతపరచడం, వేరుగా ఉన్న దానిని గుర్తించడం వంటి ప్రశ్నాంశాలు ఉండాలి.




- విని మౌఖికంగా చెప్పే ప్రక్రియలో ప్రతిస్పందనలుగా (responses) ఏకశబ్ద ఉచ్ఛారణ పదాలను (monosyllables) అంగీకరించాలి.



- పాఠ్య పుస్తకంలో వర్ణమాలలోని చూసి రాసే (traling) అభ్యాసాలకు బదులుగా "అక్షరాల అంచుల వెంబడి కత్తిరించండి" అనే అభ్యాసాలను/ కృత్యాలను చేయించడం ద్వారా అక్షరాల ఆకారాలను మరింత దగ్గరగా పరిశీలించడానికి, అవగాహన చేసుకోవడానికి విద్యార్థులకు అవకాశం లభిస్తుంది.



- వాగింద్రియాల లోపం కారణంగా ఉచ్చారణ దోషాలు చేస్తున్న పదాలు ఉచ్చరించడంలో సమస్యలు ఉన్న విద్యార్థులు నేర్చుకున్న దానిని వ్యక్తీకరించడానికి, ప్రదర్శించడానికి చిత్రాలను, స్టాంపులను ఉపయోగించి అభ్యసనాన్ని ప్రదర్శించవచ్చు/తెలియజేయవచ్చు.




- మాట, రాత రూప ప్రదర్శనలకంటే మెరుపు అట్టలు (flash cards) (ఉదాహరణకు, పదాల పరిచయం కొరకు లేదా వ్యాకరణ పరంగా సరైన వాక్యాన్ని నిర్మించడానికి) మరియు చిత్రాలు నిజమైన వస్తువులను వినియోగించవచ్చు/ ఉపయోగించవచ్చు. ఉదాహరణకు తరగతిగదిలో మీరు ఒక జంతువు పేరు చెప్పినప్పుడు ఆ జంతువుకు సంబంధించిన ఫ్లాష్ కార్డును తీయమని విద్యార్థిని అడగాలి. నిజరూప వస్తువులతో సమాధానాలను సరిపోల్చడం మరియు సరిచూడటం చేయవచ్చు.

**చర్చనీయాంశాలు :**

మీ సహ ఉపాధ్యాయులు/శిక్షణార్థులతో చర్చించండి.

- పాఠశాలలను సమగ్ర సహిత/సమ్మిళిత పాఠశాలలుగా మార్చడానికి మీరేం చేస్తారు?
- పిల్లలు వారి కుటుంబాలతోను, సమాజంతోను సత్సంబంధాలను ఏర్పాటు చేయడానికి సమ్మిళిత/సహితవిద్య ఏ విధంగా ఉపయోగపడుతుంది?
- బోధనాభ్యసన విధానాలు మెరుగుపరచడానికి/బలోపేతం చేయడానికి నాణ్యమైన విద్య విద్యార్థులందరికి అందించడానికి ఎంతమేరకు దోహదపడుతుంది.

**ముగింపు (Conclusion)**

- ఈ మాడ్యూల్/కరదీపిక సమ్మిళిత తరగతులు రూపకల్పన చేసే ఉపాధ్యాయులకు మరియు ఇతరులకు ఉపయోగకరం. ఇది విభిన్న నేపథ్యాలు గల విద్యార్థులకు సమర్థవంతమైన సమగ్ర జ్ఞానం, వైఖరులు, నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపయోగపడుతుంది. దోహదపడుతుంది. జాతీయ విద్యా విధానాలు, విద్యా ప్రణాళికలు, పాఠ్యప్రణాళికలు, NFC-2005, అభ్యసన ఫలితాలు మరియు వాటిని సాధించడానికి తగిన బోధనాభ్యసన ప్రక్రియలను నిశితంగా పరిశీలించడానికి దీంట్లోని విషయం ఉపయోగపడుతుంది. సమ్మిళిత/సహిత బోధనాభ్యసన వ్యూహాలను అమలు పరచడం, ప్రతి విద్యార్థిని సమూహ సభ్యునిగా అంగీకరించడం, విద్యార్థులందరి అభ్యసన అవసరాలు తీర్చడానికి తరగతి గదిని మౌళిక సౌకర్యాల పరంగా వైఖరుల పరంగా పునర్నిర్మించడం, తరగతిలోని విద్యార్థులందరూ పాల్గొనేలా కార్యక్రమాలను రూపకల్పన చేయడం. వైవిధ్య అభ్యసన శైలులు, వివిధ నేపథ్యాలున్న విద్యార్థులకు అనుగుణంగా తరగతిగది కృత్యాలు/అభ్యాసాలు ఉండేలా ఉపాధ్యాయులకు ఈ మాడ్యూల్ సహాయ కారిగా నిలుస్తుంది.

**స్వీయ మూల్యాంకనం**

1. మీ సబ్జెక్టులో పాఠాలు బోధించేటప్పుడు విభిన్న అభ్యసన శైలులు/నేపథ్యాలున్న విద్యార్థులకు/ అభ్యాసకులకు సహాయం చేయడానికి అనుగుణంగా బోధనాభ్యసన ప్రక్రియలలో చేపట్టే మార్పుల గురించి వివరించండి/తెలియజేయండి

- మీరు ప్రతిపాదించే /చేసే మార్పులు ప్రాధాన్య క్రమంలో రాయండి.

  1.

  2.

  3.

2. ఈ మార్పులు చేయడానికి మీకు ఏ విధమైన సహకారం/మద్దతు, మార్గదర్శకత్వం అవసరమో తెలియజేయండి.

3. మీరు చేసిన ఈ మార్పులు పిల్లలందరికి ఎలా ఉపయోగకరం. మీ సమాధానాలను మీ సహ ఉపాధ్యాయుల సమాధానాలతో పోల్చండి. వారి అభిప్రాయాలను కూడ సేకరించి మీ జాబితాలో చేర్చండి.

4. మూల్యాంకనాన్ని అర్థవంతంగా మరియు పిల్లలందరిని కలుపుకొని పోయేటట్లుగా ఎలా నిర్వహిస్తారు? మీ అభిప్రాయాలు మీ సహ ఉపాధ్యాయునితో చర్చించండి.










